నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
సోమవారం | మే06, 2024 | www.navatelangana.com

కుందూరు రఘువీర్‌రెడ్డికి ఎన్నారైల సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-నల్లగొండటౌన్



సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆదివారం ఎన్నారైలతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి ఎన్నారైలు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధికల్పనతో పాటు ఎన్నారైల సమస్యలపై తమ ప్రభుత్వం మరింత దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు.తన సోదరుడు రఘువీర్‌రెడ్డిని ప్రభుత్వ పాఠశాలలో చదివించి నాలుగు దశాబ్దాల కింద జానారెడ్డి ఎందరికో ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి గుర్తు చేశారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి

నవతెలంగాణ-చండూరు



కాంగ్రెస్‌తోనే తెలంగాణ అన్ని రంగాలుగా సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని టీపీసీసీ చండూరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సీత రాహుల్‌రాజ్ అన్నారు. ఆదివారం మున్సిపల్ పట్టణంలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో , కోఆర్డినేటర్ నవీన్ పిట్టం, యాదాద్రి భువనగిరి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ రవి, మునుగోడు సోషల్ మీడియా ఇన్‌చార్జి గీత, మునుగోడు అసెంబ్లీ కోఆర్డినేటర్ కుమార్ ఆదేశాల మేరకు చండూర్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై, ప్రతిఒకకరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి,మహేష్,పర్వతం, మహేష్, ఖలీల్, కావలి శేఖర్,జనగాం ప్రవీణ్, కే.శశి, ఎస్.చందు, తదితరులు పాల్గొన్నారు.

సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి జహంగీర్‌ను గెలిపించండి

- పెద్దనోట్ల రద్దుతో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ఎర్రజెండా పక్షాన పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మండల కేంద్రంలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కులం పేరుతో దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల్ని మాయ మాటలు చెప్పి బీజేపీ ప్రభుత్వం మోసం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం అచ్చేదిన్ అని ప్రచారం చేసి పేద ప్రజల నడ్డి విరిచేవిధంగా రేట్లు పెంచి ప్రజలను ఆర్థికంగా దెబ్బతీశారని మండిపడ్డారు. కొట్లాడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా కొత్త కొత్త చట్టాలను తెచ్చి పేద ప్రజల కడుపును కొట్టి కార్పోరేట్ శక్తులకు కొమ్ముగాసే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేద కుటుంబానికి 15 లక్షలు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తానని చెప్పిన మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక కుటుంబానికి కూడా 15 లక్షల నగదును ఇవ్వలేదన్నారు. కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా బీజేపీ ప్రభుత్వం పెద్దనోట్లు రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకునే అవకాశం కల్పించాలి తప్ప పెద్ద నోట్ల రద్దుతో పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాజ్యాంగం ద్వారా బడుగు, బలహీన వర్గాలకు జరుగుతున్న మేలును బీజేపీ ప్రభుత్వం జీర్ణించుకోలేక రాజ్యాంగం ను మార్చి మనువాద సిద్ధాంతంతో పాలించాలనే కుట్రకు తెరలేపిందన్నారు.ఇప్పటికైనా ప్రజలు మేలుకొని మతోన్మాద బీజేపీకి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి ఎక్కడ అన్యాయం జరిగిన వారికి అండగా ఉండి పోరాడే సీపీఐ(ఎం) జహంగీర్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్ , కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న, మండల కార్యదర్శి మిరియాల భరత్ , గొర్ల మేకల సంఘం జిల్లా అధ్యక్షులు సాగర్ల మల్లేష్, మండల కమిటీ సభ్యులు యాసరాణి శ్రీను, యాట యాదయ్య, బొల్లు రవీందర్‌కుమార్, పోలే సత్యనారాయణ, ఎండి సిద్దిక్, యాట శ్రీకాంత్, యాసరాణి వంశీకృష్ణ, భీమనపల్లి రాంబాబు, వినోద్ నాయక్, సైదానాయక్, శ్రీనునాయక్, రామారావు, వీరన్న,రాజు, కోటి, లింగయ్య పాల్గొన్నారు.

హస్తం పాలన.. అస్తవ్యస్తం

- కాంగ్రెస్ ప్రజాగ్రహానికి గురికాక తప్పదు
- బీఆర్ఎస్ హయాంలో పట్టణ ప్రగతికి పెద్దపీట
- పార్లమెంట్ బిఆర్ఎస్‌అభ్యర్థికంచర్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్



గ్యారెంటీలంటూ గారడీ మాటలతో గద్దెనెక్కిన హస్తం పార్టీ పాలన అస్తవ్యస్తంగా తయారైందని బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థికంచర్ల కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి మార్నింగ్ వాకర్స్‌ను కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడారు. త్వరలోనే ఆ పార్టీ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.అసెంబ్లీ ఎన్నికల్లో అమలకు సాధ్యంకానీ హామీలను గుప్పించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో ఆసరా పెన్షన్లు,కల్యాణ లక్ష్మి రైతుబంధు రైతు బీమా, 24 గంటల కరెంటు, తాగునీరు వంటి సంక్షేమ పథకాలు సజావుగా అందాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఐదు నెలలుగా ఎటువంటి పథకాలు అందక ,ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారని తెలిపారు.ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా కేసీఆర్ తెచ్చిన పథకాలను కూడా కొనసాగించలేని అసమర్థ ప్రభుత్వం కాంగ్రెస్ అని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో పట్టణ ప్రగతితో ఉమ్మడి నల్లగొండ జిల్లా రూపురేఖలే మారిపోయాయని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ చీర పంకజ్‌యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి,పార్టీ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, లొడంగి గోవర్ధన్,మెరుగు గోపి,రావుల శ్రీనివాస్‌రెడ్డి,వీరాచారి, గంజి రాజేందర్,దొడ్డి రమేష్, వీరమళ్ళ భాస్కర్, మాతంగి అమర్,సతీష్, బీపంగి కిరణ్ సురిగి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

మాయమవుతున్న 'రుద్రప్ప' చెరువు..!

- పొలాలుగా మారుతున్న చెరువు శిఖం
- 150 ఎకరాలకు పైగా భూమి కబ్జా
- బీడులుగా వెయ్యి ఎకరాలు
- ఉపాధి కోల్పోయిన మత్స్య కార్మికులు
- కాపాడాలని అధికారులకు వేడుకలు

నవతెలంగాణ మిర్యాలగూడ

నాడు జలకలగా ఉన్న చెరువులు నేడు నీళ్ల లేక వెలవెల బోతున్నాయి. వేలాది ఎకరాల పంట భూములకు సాగు నీరు ఇచ్చి అనేక గ్రామాలకు తాగునీరు అందించడంతోపాటు మత్స్య కార్మికులకు ఉపాధి కల్పించే చెరువులు బీడులుగా దర్శనమిస్తున్నాయి. చెరువులన్నీ ఎండిపోవడంతో చెరువులోని మట్టిని అక్రమార్కులు యథేచ్ఛంగా తొవ్వుకొని అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రైతుల పేరిట మట్టిని తవ్వి అక్రమ దందాలకు తెరలేపుతున్నారు. ప్రస్తుతం చెరువులలో నీళ్ల లేకపోవడంతో దాని సమీపంలో ఉన్న పంట పొలాల రైతులు నివాస గృహాల వారు చెరువు శిఖం భూములను కబ్జా చేకుంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని చెరువుల పరిస్థితి ఇదే విధంగా ఉన్నది. మచ్చుకు మిర్యాలగూడ మండలంలోని రుద్రారం రుద్రప్ప చెరువు పరిశీలిస్తే..

కనుమరుగవుతున్న రుద్రప్ప చెరువు

మిర్యాలగూడ మండలంలోని అతిపెద్ద చెరువుగా పేరుందిన రుద్రారం రుద్రప్ప చెరువు నేడు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. 107 సర్వే నెంబర్లు సుమారు 357 ఎకరాలలో రుద్రప్ప చెరువు విస్తీర్ణం కలిగి ఉన్నది. ఇందులో సుమారు 150 ఎకరాలకుపైగా చెరువు భూమి కబ్జాకు గురైందని ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చెరువు సమీపంలోని ఉన్న పంట పొలాల రైతులు చెరువు భూమిన తమ పొలాల్లోకి కలుపుకొని కబ్జా చేస్తున్నారు. ప్రస్తుతం చెరువులో నీళ్ల లేకపోవడంతో చెరువు సమీపంలో ఉన్న రైతులు చెరువు భూమిని చదును చేసి తమ పొలాలలోకి కలుపుకొని అట్టి భూమిని తమ ఆధీనంలోకి



చేసుకుంటున్నారు. సీజన్లో అట్టి భూమిలో పంటలు సాగుచేసుకుంయున్నారు. దీంతో రోజురోజుకు చెరువు విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోతుంది. ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో రుద్రప్ప చెరువు కనుమరుగే పరిస్థితి కనిపిస్తుంది. కబ్జా విషయంపై మత్స్య కార్మికులు ఇటీవల కాలంలో ఆర్డిఓ, ఎంఆర్ఓ, ఇరిగేషన్, మైనింగ్, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశారు. చెరువు శిఖం భూమి కబ్జా నుండి కాపాడాలని కోరారు.

సాగు, తాగునీరు లేక ఇబ్బందులు.. ఉపాధి కోల్పోయిన మత్స్య కార్మికులు

ఈ చెరువు కింద రుద్రారం, లక్ష్మీపురం, కొత్తపేట, రాయలపాలెం, ముల్కల కాలువ, కేశవపురం, జలుబాయ్ తండా, బాలాజీ తండా, ఎర్రగాని తండా గ్రామాలకు తాగునీరు అందిస్తుంది. దీనికి తోడు ఆయా గ్రామాలలో సుమారు 2 వేల ఎకరాలకు పైగా పంట పొలాలకు సాగునీరందించి జీవనాధారంగా మారింది.. ప్రస్తుతం ఈ చెరువులో నీళ్ల లేక వెలవెలబోతుంది. దాని ఫలితంగా ఆయా గ్రామాలకు, పంట పొలాలకు సాగు తాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ చెరువు కింద 319 మంది మత్స్య కార్మికులు సభ్యులుగా ఉన్నారు. ఈ సభ్యుల కుటుంబాలన్నీ కూడా ఆ చెరువుపైనే జీవనాధారంగా ఉన్నారు గత సంవత్సరం అక్టోబర్లో చెరువులో చేప పిల్లలు వేయగా భూగర్భ జలాలు అడుగంటి పోవడం కారణంగా చెరువు ఎండిపోయి చేప పిల్లలన్నీ చనిపోయాయి. దీంతో మత్స్య కార్మికులకు తీరని అన్యాయం జరిగింది. ప్రస్తుతం ఉపాధి లేక మత్స్య కార్మికులు కూలినాలీ పనులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. చెరువు ఎండిపోవడంతో లీజును రద్దు చేయాలని మత్స్య కార్మికులు కోరుతున్నారు.



కబ్జా నుండి చెరువును కాపాడాలి: అంగోతు మల్సూరు (చెరువు కమిటీ సభ్యులు)

రుద్రారం తో పాటు అనేక గ్రామాలకు సాగు తాగునీరు అందించే రుద్రప్ప చెరువు నీళ్ళు లేక వెలవెలబోతుంది. భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోవడంతో చెరువు పూర్తిగా ఎండిపోయింది. ప్రస్తుతం చెరువులో నీళ్ల లేకపోవడంతో దీన్నే అదునుగా భావించిన సమీప పంట పొలాల రైతులు చెరువు భూములను కబ్జా చేస్తున్నారు. కబ్జాల నుండి చెరువును కాపాడాలని అధికారులకు ఫిర్యాదు చేశారు.



మత్స్య కార్మికులను ఆదుకోవాలి: పాతకోటి వెంకటయ్య (చెరువు చైర్మెన్)

రుద్రారం చెరువు పై 319 కుటుంబాలు ఉపాధి పొందుతున్నారు. ప్రస్తుతం చెరువు ఎండిపోవడంతో చేప పిల్లలు కూడా చనిపోయాయి. చెరువు పని లేకపోవడంతో సమీప గ్రామాలకు కూలీ నాలి పనులకు వెళు న్నాము. రోజురోజుకు చెరువు కబ్జా గురి కావడంతో చెరువు విస్తీర్ణం పూర్తిగా తగ్గిపోతుంది. భవిష్యత్తులో చెరువు కనిపించే పరిస్థితి లేదు. కాబట్టి కబ్జా నుండి చెరువును కాపాడాలి. చేప పిల్లల పెంపకంపై ప్రభుత్వం చేసుకున్న లీజును రద్దుచేసి మత్స్య కార్మికులను ఆదుకోవాలి.

విచారించి చర్యలు తీసుకుంటాం: తహశీల్దార్ హరిబాబు

రుద్రప్ప చెరువు కబ్జా విషయంపై ఫిర్యాదులు అందాయి. ప్రస్తుతం ఎన్నికల విధుల్లో బిజీగా ఉండడం కారణంగా ఎన్నికలు పూర్తికాగానే చెరువు కబ్జాపై పూర్తిగా విచారణ చేస్తాం. కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటాం. ఆక్రమణకు గురైన భూమిని, చెరువును కాపాడుతాం. కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా ఉన్న చర్యలు తీసుకుంటాం.

ఐదు నెలల్లోనే కాంగ్రెస్‌పై వ్యతిరేకత

- రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ మిర్యాలగూడ



ఐదు నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పాలలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతనాలకు ఉందని రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలంలోని బోటియా నాయక్ తండలో నల్గొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మహిళలు కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు సకాలంలో రైతుబంధు ఇవ్వకపోవడం భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోయిన పరిహారం ఇవ్వకపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. ఎన్నికల ముందు మహిళకు అనేక హామీ ఇచ్చి ఒకటి కూడా అమలు చేయలేదని మహిళలు కూడా తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని ఎన్నికల్లో నిశ్శబ్ద ఓటింగ్ జరుగుతుందని చెప్పారు. అమలుకు నోచుకోని హామీలు ప్రజలను మోసం చేశారని ఆరోపించారు కాంగ్రెస్ నాయకుల మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కంచరకృష్ణారెడ్డి గెలుపుకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వట్టే జానయ్య, మండల పార్టీ అధ్యక్షులు సైదులు యాదవ్, గడగోజు ఏడుకొండలు, సైదులు, పిసికే ప్రసాద్, సాగర్ నాయక్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చామల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి ఆదివారం మండలంలోని చల్మెడ గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. పదేండ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసిన మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు.మునుగోడు నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకునేందుకు ఎమ్మెల్యేకు తోడుగా ఎంపీని గెలిపించుకుంటే నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసుకోవచ్చన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో బాతరాజు సత్తయ్య, కొంక చంద్రయ్య, ఉప్పర బోయిన నర్సింహా, కొంక శంకర్, గాదెపాక యాదయ్య, రమేష్ , నర్సింహా, సైదులు, రామకృష్ణ, లింగస్వామి, సీపీఐ నాయకులు లాలయ్య యాదయ్య, బి యాదయ్య, పి.గాలయ్య,పగిళ్ల శ్రీరాములు, కర్నాటి రామకృష్ణగౌడ్, గాదెపాక శరత్, కొంక రవి, కట్ట పెంటయ్య, కట్ట దశరథ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-డిండి

యూత్ కాంగ్రెస్ ఇంటింటి ప్రచారంలో భాగంగా డిండి మండలం ప్రతాప్‌నగర్ గ్రామంలో ఆదివారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశంతో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీతిరుపతి ఆధ్వర్యంలో ప్రతాప్‌నగర్ గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు చేసిన ఫలితమే అత్యధిక స్థానాలతో కాంగ్రెస్ పార్టీనీ గెలిపిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గారిని గెలిపించాలన్నరు. కాంగ్రెస్ పార్టీ అంటే మహిళా మేలు కోరేపార్టీ, పేదల అండ అని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ పెట్టింది పేరు అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబెర్ శాంతి, సోషల్ మీడియా మండల కో-ఆర్డినేటర్ కేతావత్ గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, యం. నిరంజన్, లాలు, కలానందం, పత్య, ఇద్దిరాములు, జింకలా లక్ష్మయ్య, చిన్న నిరంజన్, కొండ్రపల్లి బాబు, నామ్య కిషన్, నగేష్,లోక్య, పి. అంజి, దశరథం, వెంకటయ్య, శ్రీను వేముల రాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

సైనిక్ పాఠశాలకు అక్లాపూర్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-డిండి

మార్చి 10వ తేదీన నిర్వహించిన రాష్ట్ర సైనిక పాఠశాల ఇంటర్వ్యూ పరీక్షల్లో డిండి మండలం తవక్లాపురం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థి ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ రెడ్డి ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన కిన్నెర శివకుమార్ కుమారుడు నవీన్ మార్చ్ 10న నిర్వహించిన రాష్ట్ర సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షల్లో 1:10 ఎంపికయ్యాడు. మార్చి 22న నిర్వహించిన సైనిక్ పాఠశాల ఈవెంట్స్ ఫిజికల్ ఫిట్నెస్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ, డిస్క్రిప్టివ్ టెస్టులలో ప్రతిభ కనబరిచి కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థి సైనిక పాఠశాలలో ప్రతిభ కనబరిచినందుకు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి తండ్రి కిన్నెర శివకుమార్, పాఠశాల ఉపాధ్యాయులు నవీన్, వెంకటేష్, రేణుక తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

నవతెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి



వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ లోక్‌సభ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని అజ్మాపురం గ్రామ పంచాయతీలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోరుతూ స్థానిక నేతలతో కలిసి గడపగడప ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యెల్గూరి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యపు రావు, మాజీ సర్పంచ్ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్, బొడ్డుపల్లి మహేందర్, శ్రీను, వెంకటయ్య, కిషన్, శంకర్, వెంకటేష్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-చింతపల్లి



మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ నాదిరి రమేష్, మరియు ఆయన అనుచరులు, అనంతుల వెంకటయ్య గౌడ్, మరియు గొల్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అనంతుల పెద్ద మల్లేష్ గౌడ్, అనంతుల పెద్ద జంగయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీలో ఒక సైనికుల పని చేస్తానని, ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని వారన్నారు. వారి వెంట మాజీ జెడ్పిటిసి హరి నాయక్, మాజీ ఎంపీటీసీ ఉప్పు శ్రీశైలం, కాంగ్రెస్ జిల్లా నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్, మాజీ సర్పంచ్ కురుమేటి బజారు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌని జంగయ్య గౌడ్, దొంతం సంజీవరెడ్డి, ఎరుకలి వెంకటయ్య గౌడ్, నాదిరి మల్లేష్ యాదవ్, అశోక్ గౌడ్, పాండు నాయక్, అనంతుల వెంకటయ్య గౌడ్, అనంతుల పెద్ద జంగయ్య గౌడ్, అనంతుల పెద్ద మల్లేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

రఘువీర్‌రెడ్డికి ఆప్ మద్దతు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) నల్గొండ జిల్లా కమిటీ తరపున ఆదివారం నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరా రెడ్డిని తన నివాసంలో ఇండియా కూటమిలో భాగంగా కలిసి మద్దతు తెలిపారు. దేశంలో జరుగుతున్నటువంటి మతతత్వ పార్టీలను, అదేవిధంగా దేశ సంపదను తరలిస్తున్నటువంటి పార్టీలను, బొంద పెట్టటానికి పార్లమెంట్ ఎన్నికలు అనేవి చాలా ముఖ్యం అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ కుతుబుద్దీన్ తెలిపారు. ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం ఏ సలీం, ఆమ్ ఆద్మీ పార్టీ నాగార్జునసాగర్ ఇంచార్జ్ చేగొండి మహేంద్ర ప్రసాద్ యాదవ్ ,మిర్యాలగూడ మున్సిపల్ ఇంచార్జ్ బెజవాడ ప్రవీణ్ కుమార్, యూత్ వింగ్ విభాగం జిల్లా అధ్యక్షులు కీర్తి, అశోక్, శివ పాల్గొన్నారు.

ఎయిర్‌టెల్ టవర్ తొలగించాలని వినతి

నవతెలంగాణ-చండూరు

మండల పరిధిలోని ఉతలపల్లి గ్రామంలో అక్రమంగా నిర్మిస్తున్న ఎయిర్టెల్ టవర్ ను తొలగించాలని కోరుతూ కాంగ్రెస్ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వ్యక్తిగత క్యాంప్ ఆఫీసులో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టవర్ ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో చుట్టుపక్కల ట్రెడిషన్ ప్రభావం ఉంటుందన్నారు. దానివల్ల ప్రమాదం పొంచి ఉందని, ఆ టవర్ నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని పేర్కొన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి టవర్ నిర్మాణాన్ని తొలగిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.వినతిపత్రం అందజేసిన వారిలో కావలి యాదగిరి,కావలి సురేష్, సింగం కృష్ణ,కావలి రామలింగం, కావలి శ్రీను ఉన్నారు.

జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ కరపత్రాలు పంపిణీ

నవతెలంగాణ-చండూరు

సీపీఐ (ఎం)భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం కొండాపురం, బోడంగిపర్తి గ్రామాలలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి జేరిపోతు ధనంజయ్యగౌడ్ ముమ్మరంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటానికి కేంద్రబిందువైన భువనగిరి నియోజకవర్గం నుండి పార్లమెంటులో ఎర్రజెండా ప్రాతినిధ్యం ఉండేలా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు.. దేశంలో బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ మతోన్మాద విధానాలపై నికరంగా ఉద్యమిస్తున్న పార్టీ సీపీఐ(ఎం) అన్నారు.ఈ కార్యక్రమంలో ఈరటి వెంకన్న, శ్రీను, రాములు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ పట్టణంలోని నాగార్జున కళాశాల ఆవరణలోని నల్గొండ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ వద్ద ఉన్న స్ట్రాంగ్ రూంలో జరుగుతున్న ఈవీఎం కమిషనింగ్‌ని ఆదివారం కలెక్టర్ దాసరి హరిచందన పరిశీలించారు.కమిషనింగ్ చేస్తున్న సందర్భంలో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయా అనే విషయాలను సెక్టోరల్ ఆఫీసర్స్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ అసెంబ్లీ సెగ్మెంట్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, నల్లగొండ ఆర్డీఓ రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్‌ల మోసపూరిత హామీలు నమ్మకండి

నవతెలంగాణ-నకిరేకల్

కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పుట్ట పద్మారావు పేర్కొన్నారు. ఆదివారం నకిరేకల్ నియోజకవర్గంలో కార్నర్ సమావేశాలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకర్లతో మాట్లాడారు. కుల గణన, ఎస్సీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల పరిరక్షణ ప్రధాన అజెండాగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి కదిరి కిరణ్‌కుమార్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్పీ అభ్యర్థి ఉంగరం గుర్తుకు తమ అమూల్యమైన ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరిపంగి నరసింహ, ఎంపీ అభ్యర్థి కదిరి కిరణ్‌కుమార్, బుడిగే రాజు, శ్రీనివాస్‌యాదవ్, కృష్ణగౌడ్, కత్తుల రవీందర్, బొజ్జ నర్సింహ, నగేష్, శ్రీకాంత్, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

కాంగ్రెస్ట్ లీగల్ సెల్ కో-ఆర్డినేటర్‌గా నర్సింహ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ పార్లమెంట్ లీగల్ సెల్ కో-ఆర్డినేటర్‌గా న్యాయవాది నాంపల్లి నర్సింహ నియమితులయ్యారు. కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మెన్ అశోక్ గౌడ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.నల్లగొండ పార్లమెంట్ లీగల్ సెల్ కో-ఆర్డినేటర్‌గా నియమితులైన నాంపల్లి నరసింహ ఆదివారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, కనగల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం అనుపరెడ్డి చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ సెల్ కన్వీనర్‌గా తన నియమాకానికి కృషి చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర చైర్మెన్ పొన్నం అశోక్‌గౌడ్, న్యాయవాది లింగంపల్లి శ్రీనుకు కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండల కేంద్రంలో హనుమాన్ జ్యూయలరీ ఆధ్వర్యంలో ఉచిత తాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య,బీజేపీ జిల్లా నాయకులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం చింతపల్లి ఎక్స్‌రోడ్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చలివేంద్రం దాత విక్రమ్‌సింగ్‌రాజు, పురోహిత్, బీజేపీ జిల్లా నాయకులు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, అమర్‌సింగ్, మంగళ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో ఉరుములు మెరుపులతో వర్షం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరిలో ఆదివారం ఒక్క సారిగా వాతావరణం మారి ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది.ఈదురు గాలులకు రోడ్డు వెంట చెట్లు నేలమట్ట మయ్యాయి.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల పోసిన ధాన్యం తడిసి ముద్దైంది.ఈదురుగాలులకు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో విద్యుత్ స్తంభం ఒరిగిపోవడంతో కరెంటు వైర్లు తెగి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.



నేలమర్రిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మునగాల

మండలంలోని నేలమర్రి గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షులు తొగరు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను విస్మరిం చిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీ అమలులో విఫలమైందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మునగాల, తాడువాయి సింగిల్‌విండో చైర్మెన్లు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి,మాజీ జెడ్పీటీసీ కోలా ఉపేందర్‌రావు, గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నర్రా వెంకటరెడ్డి, సింగల్‌విండో వైస్‌చైర్మెన్ రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.



తెలంగాణలో బీజేపీ,బీఆర్ఎస్‌కు చోటు లేదు

- రఘువీర్‌రెడ్డిని ఐదులక్షల మెజారిటీతో గెలిపించాలి
- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ కు చోటు లేదని కేంద్రంలో వచ్చేది (కాంగ్రెస్) ఇండియా కూటమేనని కాంగ్రెస్‌ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని ఐదు లక్షల మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం నేరేడుచర్ల పట్టణంలో జరిగిన ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు.తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని, బీఆర్ఎస్ పార్లమెంటు ఎన్నికల తర్వాత కనుమరుగవుతుందన్నారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలపై నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు బనాయించిందని, గుర్తు చేశారు.అందుకే ఆ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి రాకుండా వామపక్షాలతో కలిసి బొందపెట్టామన్నారు.అదే స్ఫూర్తితో ఇండియా కూటమిలోని భాగస్వాములు అందరు కలిసి దేశంలోని కాంగ్రెస్‌ను అధికారంలో తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని ఐదు లక్షలకు పైగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని, రిజర్వేషన్లు రద్దు చేస్తారన్నారు. శనివారంరాత్రి నేరేడుచర్ల లోని ఇండియా కూటమి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ జరిగిన ర్యాలీలో ఆయన ప్రసంగించారు. పదేండ్లకాలంలో వారు చేసింది ఏమీ లేదని, ప్రజల్ని ఓట్లు ఎలా అడుగుతారన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ నిరుద్యోగులు మోసం చేశారని, నల్లధనాన్ని వెలికి తీస్తానని చెప్పి పేదలను మోసం చేసి, పేదల ఖాతాలో 15 లక్షలు వేస్తానని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మోడీ పేదలకు చేసిందేమీ లేదన్నారు. దేశంలో రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందని ఢిల్లీ సరిహద్దు ప్రాంతాల్లో రైతులు తిరగబడ్డారని గుర్తు చేశారు. రైతులపై నల్ల చట్టాలు తెచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కార్మికులపై నూతన చట్టాలు వర్తింప చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాయాలని చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,డీసీసీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ అనురాధ,చావ కిరణ్మయి, జెడ్పీటీసీ రాపోలు నరసయ్య, మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, కొదమగుండ్ల నగేష్, సీపీఐ నాయకులు దూళిపాల ధనుంజయనాయుడు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మతోన్మాద బీజేపీ, అవినీతి కాంగ్రెస్,బీఆర్ఎస్‌లను ఓడించాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేశ్

నవతెలంగాణ-అర్వపల్లి

భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీ, అవినీతికర కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఓడించాలని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసి సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గం అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులుకోట రమేశ్ పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారంలో జహంగీర్‌ను గెలిపించాలని కోరారు.పర్సాయపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్షాల బలాన్ని పెంచాలని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వం ఏర్పడేలా చూడాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చిందన్నారు.కేంద్రంలో మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దశాబ్ద కాలంగా సాగించిన పాలనతో లౌకికవాద, ప్రజాస్వామ్య, భారత రిపబ్లిక్ ఉనికే ప్రమాదంలో పడిన నేపథ్యంలో 2024 లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగానికి నాలుగు మూల స్తంభాలుగా భావించే లౌకికవాద ప్రజాస్వామ్యం, ఆర్థిక సార్వభౌమత్వం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం వ్యవస్థలను ఒక పద్ధతి ప్రకారం ధ్వంసం చేసే క్రమాన్ని నేడు భారతదేశం తిప్పి కొట్టాలన్నారు. బీజేపీ, దాని మిత్రపక్షాలను ఓడించడమే ప్రతి దేశభక్తుని కర్తవ్యంగా భావించాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి ,మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, సీఐటీయూ మండల కార్యదర్శి వజ్జె సైదులు, మండల కమిటీ సభ్యులు సిగ శ్రీను, నిమ్మలగుంటి అబ్బులు, బుచ్చిరాములు,సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అరిగె వీరస్వామి, నర్సయ్య పాల్గొన్నారు.



దోపిడీ వ్యవస్థపై గర్జించిన గాయకుడు రామారావు

నవతెలంగాణ-కోదాడరూరల్

దోపిడీ వ్యవస్థపై గర్జించిన గాయకుడు అరుణోదయ రామారావుని అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి అన్నారు. ఆదివారం పట్టణంలోని లాల్ బంగ్లాలో అరుణోదయ సాంస్కృతిక సమైక్య ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ కళాకారుడు " అరుణోదయ రామారావు 5వ, వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించి మాట్లాడారు. అణగారిన పీడిత ప్రజల పక్షాన పల్లవించిన విప్లవ సాంస్కృతిగా సేనాని అరుణోదయ రామారావు అని అన్నారు. దోపిడీ పోవాలని ఈ వ్యవస్థ మారాలని సమ సమాజం రావాలని గొంతెత్తిన గాయకుడు అనేక ప్రజా ఉద్యమాలలో తన పాట ఆటల ద్వారా ప్రజలను చైతన్య పరిచిన విప్లవ కళాకారుడన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి వి.నర్సింహారావు, రైతుకూలీ సంఘం నాయకులు అలుగువెల్లి సత్యనారాయణరెడ్డి, పీవైఎల్ జిల్లా నాయకులు అనంతరామయ్య, వీరబాబు, మైసయ్య, కొండలు, సలీం, సైదులు, నాగేష్, నర్సింహారావు,గోపి తదితరులు పాల్గొన్నారు.



ప్రజల్లో బీఆర్ఎస్‌కు ఆదరణ తగ్గలేదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

బీఆర్ఎస్‌కు ప్రజల్లో ఆదరణ తగ్గలేదని ఆ పార్టీ నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలో పార్టీ కార్యకర్తలతో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలు మరువలేదన్నారు. పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చిన తదుపరి ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీలు మరిచిపోయిందన్నారు.ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చిందన్నారు.మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గంలో కూడా బీఆర్ఎస్‌కు మెజార్టీ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పులసైదిరెడ్డి,పార్టీ పట్టణ కార్యదర్శి బెల్లంకొండ అమర్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు జక్కుల నాగేశ్వర్‌రావు, న్యాయవాది నగేష్ రాథోడ్, దొడ్డ నర్సింహారావు,ముల కలపల్లి రాంబాబు కోలా శ్రీనివాస్,చంద్రమౌళి, తోట చంటి, దుర్గ, అంజి పాల్గొన్నారు.



పాల్వాయి నాగరాజుకు పెండ్లి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నూతనకల్

మండలకేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్వాయి నాగరాజు వివాహ వేడుకలలో ఆదివారం తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు పాల్గొని శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి పెండ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు ఎండి జహంగీర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి జిల్లా నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, స్థానిక ఎంపీటీసీ-2 పన్నాల రమా మల్లారెడ్డి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు పసుల అశోక్‌యాదవ్, నాయకులు జట్టంగి గణేష్,బొడ్డుపల్లి అంజయ్య, కూసు వెంకన్న, సపాతి వాసుదేవరెడ్డి, సుర్కంటి చంద్రారెడ్డి, ఫసియుల్లా, వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.





ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్,బీజేపీలకు గుణపాఠం తప్పదు

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీలకు రాజీనామా చేసి ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారి ఎస్సీ కాలనీకి వచ్చిన సందర్భంగా కాలనీ మహిళలు,నాయకులు బోనాలు,డప్పు చప్పులతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ దళిత వ్యతిరేకి అన్నారు.బీఆర్ఎస్ పార్టీ ఈపదేండ్ల కాలంలో అధికారంలో ఉండి దళితబంధు పేరుతో అనేక అక్రమాలకు పాల్పడి దళితజాతిని మోసం చేసిందని ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను మోసం చేసిన బీజేపీని దళితులు నమ్మే పరిస్థితులలో లేరని తెలియజేస్తూ వర్గీకరణ చేస్తానని బీజేపీ ఇచ్చిన హామీ వట్టిదేనన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్, పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు,పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి అభిషేక్‌రెడ్డి,మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్లశంకర్,జిల్లా నాయకులు కిషన్‌రావు, రేతినేని శ్రీనివాస్‌రావు, గుడ్ల వెంకన్న,ఓరుగంటి సత్యనారాయణ, మండల కమిటీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కొండరాజు, పెండెం యాదగిరి, గంగరాజు, జలంధర్,సునీల్, చిలుకల వెంకన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని ఆ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య కోరారు.క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల పరిధిలోని గానుగుబండ,తూర్పుగూడెం, కరివిరాల,కొత్తగూడెం గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్,తునికి సాయిలు,మల్యాల రాములు, యాకునాయక్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్, వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు దేశబోయిన హరీష్‌యాదవ్, మట్టిపల్లి వెంకట్,గుడిపాటి వీరయ్య ,తడకమళ్ళ రవికుమార్, పూర్ణానాయక్, వెంకన్న పాల్గొన్నారు.





అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-తిరుమలగిరి

ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతును ప్రజలు ఆదరించి సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లిసైదులు కోరారు. ఆదివారం మండలంలోని మామిడాల, గుండెపురి, గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై అనునిత్యం పోరాడే జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపేందుకు గ్రామాలలో రైతులు, కార్మికులు, కర్షకులు ఒక్కటై ఆశీర్వదించాలని కోరారు. భువనగిరి గడ్డపైన సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు.రాముడు పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తూ కులమతాల మధ్య చిచ్చులు పెట్టి ,మతవిద్వేషాలను రెచ్చగొడుతూ హిందుత్వపేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాఅధ్యక్షులు ఎం.రాంబాబు,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, వనం సోమయ్య, ఎల్లంకి కలమ్మ, దామోదర్‌రెడ్డి, తిప్పిరాల సోమయ్య, కొమ్ముసోమయ్య, బొడ్డు మల్లయ్య, నాణ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అరుణోదయ రామారావుకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అరుణోదయ రామారావు 5వ వర్ధంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని విక్రమ్‌భవన్‌లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలేశారు.రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడారు. నక్సల్బరీ వసంత మేఘ గర్జనతో ప్రేరణ పొంది, గోదావరి లోయలో ప్రజా పోరాటాలు నడుస్తున్న క్రమంలో రామారావు విప్లవోద్యమానికి పరిచయం అయ్యాడన్నారు. ఆనాటికి జానపద కళాకారుడుగా ఉన్న రామారావు విప్లవ ఉద్యమ స్ఫూర్తితో కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి వారసత్వాన్ని పునికి పుచ్చుకున్నాడన్నారు. .ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక, జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఎస్‌కె.సయ్యద్, పిడమర్తి లింగన్న, మల్లయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

మండలపరిధిలోని మక్తా కొత్తగూడెం గ్రామంలో విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఎండ కాలంలో బాట సారుల దాహం తీర్చడం కోసం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో చామకూరిమధు,జి.నర్సయ్య, ఎ.గంగారాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-అర్వపల్లి

బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మండలంలోని.లోయపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వల్లపు గంగయ్య, గ్రామఅధ్యక్షులు గాదరి వెంకన్న, మార్కెట్ మాజీ డైరెక్టర్ వెంకరెడ్డి,నర్సయ్య, వెంకన్న పాల్గొన్నారు.



అరుణోదయ రామారావుకు జోహార్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

అమరుడు అరుణోదయ రామారావు 5వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో తన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్,ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్లసైదులు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, సాయబు హుసేన్, గజ్జల మల్లారెడ్డి, రామాచారి పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, మాజీ గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ను గెలిపించాలని కోరుతూ గడపగడపకు గత అనుభవాలను నెమరేసుకుంటూ టూబీఆర్ఎస్ గతంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ, ప్రజలకు వివరిస్తూ విస్తృత ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ ఎర్ర శోభ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ కోర్ల ప్రవీణ్, నాయకులు నక్క దయా యాదవ్, కోటగిరి నరేష్, ఎర్ర సుధాకర్ పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే ప్రజాసంక్షేమ పాలన సాధ్యం

- ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాసంక్షేమ పాలన సాధ్యమని,రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామ మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ,గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డి లత విజయకుమార్‌రెడ్డి తన అనుచరులతో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు.రాష్ట్ర ప్రజలు తిరిగి ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్నారని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఈ ప్రాంత బిడ్డ చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామంలో అందరి కలిసికట్టుగా ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, మహిళా జిల్లా కమిటీ అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు,జిల్లా నాయకులు కిషన్‌రావు, రేట్నేని శ్రీనివాసరావు,మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,మండల ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, భిక్షం,వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నర్సయ్య, సింగిల్ విండో డైరెక్టర్ పులిగుజ్జ యాకయ్య,మాజీ సర్పంచ్ చందా వెంకన్న వార్డు సభ్యులు కోతి యాకయ్య,పరశురాం,చింతకుంట్ల పరమేష్,వెంపటి మాజీ వార్డుసభ్యులు చిటుపాక శ్రీనివాస్,కిరణ్,చిర్ర నరేష్,ఏర్పుల మహేష్,పుల్లూరు సాగర్ పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మోత్కూర్

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలిపించాలని కోరుతూ ఆదివారం మోత్కూర్ మండలము పాటిమట్ల గ్రామంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు బొల్లు యాదగిరి, ఇంటింటికి తిరుగుతూ ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శి కనకయ్య, కురిమేటి యాదయ్య, రాచకొండ రాములమ్మ, మెతుకు సాయిలు, కురిమేటి సోమయ్య, బండిరవి,దొండ నాగరాజు, శ్రీ పోచబోయిన అనిల్, బండి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ సమయం గంట పాటు పొడిగింపు

- కలెక్టర్ హనుమంత్ కే జెండగే



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో మే 13న పోలింగ్ సమయాన్ని గంట పాటు పొడిగిస్తూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగే ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7.00. గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్ నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినట్లు ఒక ప్రకటనలో జిల్లా కలెక్టర్ తెలియచేస్తూ ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని పార్లమెంట్‌కు పంపండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ



నవతెలంగాణ-భువనగిరిరూరల్

సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను పార్లమెంటుకు పంపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అన్నారు. భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలో ఆదివారం సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని నరసింహ మాట్లాడారు. సీపీఐ(ఎం) నిరంతరం పేద, మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పోరాడుతుందని, నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలపై పోరాటాలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహిస్తున్నారు. పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ప్రభుత్వం భూసేకరణ చేస్తున్న సమయంలో 2013 భూసేకరణ చట్టం ప్రకారం న్యాయమైన పరివారం ఇవ్వాలని ఆందోళనలో ప్రత్యక్షంగా భాగస్వామిగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పల్లె అంజయ్య, అన్నెపర్తి కృష్ణ, కొండ అశోకు, శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, వడ్డెబోయిన వెంకటేష్, మధ్యపురం బాలనరసింహ, ఉడత విష్ణు, మచ్చ భాస్కర్, ఉడుత వెంకటేష్, దేవేందర్ పాల్గొన్నారు.



అవకాశ వాదులను ఓడించండి

- ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎన్.ఆశాలత

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించి ప్రజాస్వామ్య వాదులను గెలిపించాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేఎన్ ఆశలత అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణ పరిధిలోని పగిడిపల్లిలో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దేశంలో అవకాశవాదులు అధికారంలోకి వచ్చి ప్రజా పరిపాలన అస్తవ్యస్తం చేస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నారనిన్నారు. బీజేపీ 10 సంవత్సరాల పాలనలో ఇచ్చిన హామీలు అమలు కాకుండా ప్రజలను మోసం చేశారనిన్నారు. మహిళలలపై దాడులు జరుగుతున్న మహిళ క్రీడాకారులపై దాడులు జరుగుతున్న ఏ ఒక్క రోజు వారికి మద్దతుగా మాట్లాడలేదని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ఇష్టారాజ్యంగా పరిపాలన చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని లేకుండా చేయాలని బిజెపి కుట్ర చేస్తుందనిన్నారు. బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాన్ని తిప్పికొట్టాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని అన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేసే సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, కాసు మాధవి, వల్దాస్ అంజయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, చింతల శివ, కల్లూరి నాగమణి, బోడ భాగ్య, మారన్న, మల్లేష్, అజయ్ బాబు, రెడ్డి మల్లేష్, కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ పరిశీలిన



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని వెన్నెల ఇంజనీరింగ్ కాలేజీలో ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే ఆదివారం పరిశీలించారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



మండలంలోని గుండ్ల గూడెం గ్రామ పరిధిలోని శివలాల్ తండాలో మాజీ సర్పంచ్ ఏసిరెండ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు క్యామ మల్లేష్‌ని గెలిపించాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కేతావత్ జయరామ్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కేతావత్ సుందర్ నాయక్, మాజీ ఉపసర్పంచులు రవీందర్ నాయక్, రాజు నాయక్, జనరల్ సెక్రెటరీ కేతావ శ్రీనివాస్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు భాషా నాయక్ బాలు నాయక్, గజ్జల మధుసూదన్ రెడ్డి గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆదివారం శ్రీకృష్ణ యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చిరబోయిన నరేష్, ఉపాధ్యక్షులుగా రాజబోయిన సోమరాజ్, కోశాధికారి చిరబోయినా అనిల్, ప్రధాన కార్యదర్శి దురగొల్ల అశోక్, రాజబోయిన భాస్కర్ ఎన్నిక అయ్యారు. కమిటీ సభ్యులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. నుతన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం సిద్దులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన ఉప్పు కృష్ణ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



తెలంగాణ బస్సు పోరు యాత్రలో భాగంగా గోదావరిఖని రామగుండం సింగరేణి అతిథి గృహంలో బీఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుని చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ నాయకుడు ఉప్పు కృష్ణ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మండలంలోని వడ్డెపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలించాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, పీఏసిఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లమాస రమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బగాని వెంకట్ గౌడ్, మాజీ ఎంపీపీ కేశవపత్నం రమేష్, కంచు మల్లయ్య, సీనియర్ నాయకులు అతికం లక్ష్మీనారాయణ, ఎడ్ల సత్తిరెడ్డి, చందుపట్ల రాజేశ్వర్ రావు, బింగి జంగయ్య, సింగిరెడ్డి నర్సిరెడ్డి, సిల్వేరు మధు, మాజీ సర్పంచ్, అన్నంగంటి, వెంకటేష్. బోయిన పాండు, నాగపురి కృష్ణ,ఆముదాల రమేష్, సదునేని ఉపేందర్, పైళ్ళ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఆర్యవైశ్య మహాసభ మద్దతు

నవతెలంగాణ-భువనగిరి అర్బన్



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి యాదాద్రి భువనగిరి ఆర్యవైశ్య మహాసభ మద్దతు ఇస్తున్నామని తెలిపింది. ఆదివారం భువనగిరి పట్టణంలోని దీప్తి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో వైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేశామని వైశ్యుల సంక్షేమానికి కృషి చేస్తామని రాబోయే కాలంలో నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వైశ్యుల అభివృద్ధి జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఆడవాడి లక్ష్మీనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు ఎరుకల రామకృష్ణ, జిల్లా మహాసభ అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బెజుగా సంతోష్ కుమార్, కోశాధికారి జగనీ మధుసూదన్, బీబీనగర్, గుండాల, ఆత్మకూరు, చేర్యాల, భువనగిరి, ఆర్యవైశ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

గడీల పాలన నుంచి ప్రజాపాలన తీసుకువచ్చాం

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌను

గడిల పాలన బద్దలు కొట్టి, ప్రజా పాలన తీసుకువచ్చామని రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.ఆలేరు మండలంలోని గొలనుకొండ, తూర్పు గూడెం, శారాజీపేట, టంగుటూరు కొల్లూరు, గుండ్ల గూడెం గ్రామాలతో పాటు, శనివారం రాత్రి కొలనుపాక, రాఘవపురం, పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాలలో భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని చెప్పారు. ఆలేరు మండలంలో సిసి రోడ్ల నిర్మాణ కొరకు ఒక కోటి రూపాయలు మంజూరు చేశామన్నారు. హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి, ఆలేరు పట్టణంలోని కనకదుర్గ ఆలయం ముందు పేదవాగుపై బ్రిడ్జి వెడల్పు పునర్నిర్మాణ పనులు గురించి ఎమ్మెల్యే దృష్టికి నవతెలంగాణ విలేఖరి తీసుకువెళ్లగా త్వరలోనే బ్రిడ్జి వెడల్పు నిర్మాణ పనులు చేపడతామన్నారు.ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కట్టుబడి పని చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ చామల కిరణ్ గెలుపు ఖాయమన్నారు. టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ శమల కిరణ్ కుమార్ రెడ్డి విద్యార్థి దశ నుండి ఎన్ఎస్యు ఐ కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నాడన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 హామీలు ఇచ్చి 90 శాతం అమలు చేసిందని చెప్పారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈసారపు యాదగిరి, ఆలేరు ఎంపీపీ గంధ మల్ల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల ,పట్టణ అధ్యక్షులు కే వెంకటేశ్వరరాజు, ఏజాజు, కౌన్సిలర్ గుత్త శమంత రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ సాగర్ రెడ్డి, నాయకులు బాలరాజు, తుంగ కుమార్, జనగాం శ్రీపాల్ రెడ్డి, గాదె సోమిరెడ్డి, నోముల వాసుదేవ్, బండ వీర మల్లయ్య, మొరిగాడి రమేష్, జగతయ్య యాదవ్, బీజాన భాస్కర్,ముదిగొండ శ్రీకాంత్, పోరల్ల సతీష్, దుసరి మురళీధర్, గాజుల దశరథ, కలకుంట్ల లోకేష్, జూకంటి సంపత్, కంతి మహేందర్, సిహెచ్ కిష్టయ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తీవ్రమైన ఎండల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాగే

నవతెలంగాణ-భువనగిరి

తీవ్రమైన వేసవి ఎండల దృష్ట్యా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ మనిషి యొక్క నార్మల్ టెంపరేచర్ 37 డిగ్రీల సెల్సియస్ ఉంటుందన్నారు. ఇప్పుడు వాతావరణము టెంపరేచర్ 46 డిగ్రీల సెల్సియస్ ఉందని, ఎండలో తిరిగితే ఈ వ్యత్యాసం వలన శరీరంలో టెంపరేచర్ పెరిగే క్రమంలో శరీరంలో ఉన్న ఖనిజ లవనాలు, నీరు ఆవిరైపోయి శరీరము డీహైడ్రేషన్‌కు గురై వడ దెబ్బ తగులుతుందన్నారు. దీనివలన విపరీతమైన జ్వరము, తలనొప్పి, తల తిప్పటము, వికారము, వాంతులు, అంతేకాకుండా విపరీతమైన చెమటలు పట్టి చర్మం పొడిగా మారడము, తికమక పడటం, మూర్ఛపోవడము, నాడి బలహీనంగా కొట్టుకోవడం, బిపి తగ్గి దాహంతో నాలుక పిడచు కట్టడం, శరీరానికి కావలసిన నీరు తగినంత లభించక గుండె, మూత్రపిండాలు తమ పనులు నిర్వర్తించకుండా మనిషి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. అందువలన ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో ఎండలో తిరగవద్దని, రోజువారి పనిచేసే కూలీలు కానీ, వ్యవసాయదారులు కాని, వ్యవసాయ కూలీలు కానీ, కార్మికులు కాని, వ్యాపారస్తులు కాని ఉదయము 11 గంటల లోపు, సాయంత్రం 4 గంటల తర్వాత పనిచేసేటట్లుగా చూసుకోవాలని కోరారు. ఎండలో పనిచేసేవారు చల్లని నీరు, మజ్జిగ, నిమ్మరసము, కొబ్బెర నీళ్ల, ఓఆర్ఎస్ ద్రావణాలను వెంట ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలినట్లు అనిపిస్తే, మీకు అందుబాటులో ఉన్న ఆశా కార్యకర్త దగ్గర నుంచి కానీ, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నుంచి గాని, మెడికల్ షాపు నుంచి కానీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు తీసుకొని స్వచ్ఛమైన నీటిలో కలుపుకొని తాగాలని, అవసరమైతే 108 కాల్ చేసి ఆసుపత్రికి పంపించాలని, అప్పటివరకు చల్లని నీరు, లేదా ఓఆర్ఎస్ ద్రావణం, లేదా మజ్జిగ, లేదా కొబ్బరి నీళ్ల లేదా నిమ్మరసం తాగిస్తూనే ఉండాలని, ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకొని రక్షణ పొందాలని సూచించారు.

ప్రజా ఉద్యమాల సారథిని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు మాటూరీ బాలరాజు



నవతెలంగాణ-ఆలేరుటౌను

ప్రజా ఉద్యమాల సారథి, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ని ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు. ఆలేరు మండలంలోని గుండ్ల గూడెం, శ్రీనివాస పురం, శివలాల్ తండా గ్రామాలలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికీ ప్రచారం నిర్వహించి మాట్లాడారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్మికులు, కర్షకులు, పేదల కోసం పాటు పడే ఎం డి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు, నిరంతరం ప్రజా సమస్యలపై పని చేసే నాయకుడు చట్ట సభలలో కి పంపితే, ప్రజా సమస్యలు లేవనెత్తి, వాటి పరిష్కారం కొరకు కృషి చేస్తాడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు జూకంటి పౌలు, మిట్ట శంకరయ్య, మేకల బాలరాజు, సదానందం,చౌడ బోయిన యాదగిరి, పారుపల్లి సత్తయ్య, సుధాకర్, ఐలయ్య, ఈదునూరి కిష్టయ్య ఉపేంద్ర, లక్ష్మి, రమణమ్మ, పోచమ్మ, సుగుణ, చిలకమ్మా తనామ్మ, అండాలు, లక్ష్మి, రాములమ్మ శ్రీను, అంజయ్య ఉప్పలమ్మ మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

మోడీని గద్దెదింపాలి

- డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ విప్లవ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మాటతప్పిన మోడీని ఈ ఎన్నికలలో గద్దె దింపాలని డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ విప్లవ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని జంగాల బస్తి ప్రాంతంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి పేదవారి అకౌంట్లో 15 లక్షల రూపాయలు జమ చేస్తామని ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చరని అన్నారు. 10 సంవత్సరాలు గడిచిపోయినప్పటికీ యువతకు రెండు కోట్ల ఉద్యోగాల మాట అటు ఉంచితే, ఉన్న ఉద్యోగాలను పీకేసిన ఘనత నరేంద్ర మోడీకి దక్కిందని పేర్కొన్నారు.రెండు కోట్ల ఉద్యోగాల హామీలో భాగంగా, ఈ పది సంవత్సరాల కాలంలో దేశ యువతకు రావలసిన 20 కోట్ల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేదు, సమాధానం చెప్పి ఓట్లు అడగాలి అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కష్టజీవుల అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాగరాజు, ప్రచార కార్యదర్శి ప్రభాకర్, నరేష్, మూడేళ్ల ఉపేందర్, లక్ష్మి, నాగరాజు, ఎండి అమీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట

భువనగిరి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని వెల్లంకి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పున్న రమేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఐటి పాముల పెద్దలు, గ్రామ మాజీ సర్పంచ్ పున్న నరసింహ, నాయకులు దొమ్మాటి లింగారెడ్డి, తాళ్లపల్లి సత్తిరెడ్డి, చక్రపాణి, నరేష్, తాటిపాముల కిరణ్, గణేష్, భాస్కర్ రెడ్డి, సంజీవరెడ్డి, సోమయ్య, సైదులు, వెంకటరెడ్డి, శేఖరు, పరమేశ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ సర్పంచులు



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సూరారం గ్రామా మాజీ సర్పంచ్ పొలాబోయిన నర్సింహా అండాలు, నీర్నెముల గ్రామా మాజీ సర్పంచ్ ముత్యాల సుజాత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మాజీ ఉప సర్పంచ్ చల్ల సత్య ప్రకాష్, అనిత, చల్ల అంజయ్య, నోముల దశరథ, నోముల లింగయ్య, నోముల స్వామి, నోముల వంశీ, ఏబుషి బిక్షం, చల్ల ప్రకాష్, ఓర్సు రాములు, నెమనముది అశోక్, నెమనముది బిక్షం, ఆవుల అశోక్ కుమార్, తదితరులు ఉన్నారు.

'బీజేపీ ప్రభుత్వం కూలడం ఖాయం'

నవతెలంగాణ-ఆలేరు టౌన్



రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మొసపూరిత బీజేపీ ప్రభుత్వం కూలడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఆదివారం, భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ గ్రామ శాఖ సభ్యులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మంతపురి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చంద్రశేఖర్, దుబ్బాల మధుసూదన్ రెడ్డి, పసుల సతీష్ రెడ్డి, కొరుటూరి సతీష్, కొరుటూరి కరుణాకర్, పల్లె బాలరాజు, పల్లె నవీన్, దాస స్వామి, గ్యార సిద్ధులు, కందుల స్వామి, బీటుకూరి మల్లయ్య, గుమ్మడి సత్యం, కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-రాజాపేట



భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆదివారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కొండం రాజు మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్ ,గుర్రం సిద్ధిరాములు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం వెంకటేశం, డీలర్ పోచయ్య కటకం చిన్న వెంకటేశం కలకుంట్ల కొమరయ్య కటకం నాగభూషణం, కలకుంట్ల కరుణాకర్, ఎర్ర శ్రీశైలం, గొలుసుల శ్రీను, పులి నవీన్, బొట్టు భాను, కొమ్మగాని రాజు, పిట్టల వెంకటేశం, తండ వెంకటేశం, మిట్ట కార్తీక్, మారబోయిన లింగం, గొర్రెంకల ఉపేందర్, గొర్రెంకల సాయి కలకుంట్ల క్రాంతి కలకుంట్ల భాను, నవీన్ పాల్గొన్నారు.

అవకాశవాదులను ఓడించండి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



ఈ ఎన్నికల్లో అవకాశవాద కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు సోమవారం మండలంలోని పుట్టపాక, చిమిరియాల, గుజ్జ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. పుట్టపాక ఎస్సీ కాలనీ నిర్వహించిన ప్రచారంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు పెద్దులు, గ్రామ శాఖ కార్యదర్శి పిట్ట రాములు, ఉప సర్పంచ్ వర్గాల చంద్రశేఖర్, నాయకులు గాజుల అంజయ్య, పంకర్ల యాదయ్య, కొంగరి మారయ్య,వార్డు నెంబర్స్ కొత్త శ్రీకాంత్,మర్రి జంగారెడ్డి, పిట్ట రామచంద్రం, చుక్క రవి, పిట్ట.యాదయ్య, ఖమ్మం నాయకులు మెరుగు సత్యనారాయణ, శీలం వీరబాబు, కురివి ముత్యాలు, శేరిగూడ గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, గుంటోజు శ్రీనివాస చారి, రాష్ట్ర కమిటీ సభ్యులు స్కైలాబ్ బాబు,కార్థాల భిక్షం, సుదర్శన చారి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల వినూత్న ప్రచారం



నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు శనివారం వినూత్న ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం వారు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కూలీ పనులు చేస్తూ ఓటు వేయాలని కోరారు. కొబ్బరి బొండం విక్రయించే వారి దగ్గరికి వెళ్లి కొబ్బరి బోండాలను విక్రయిస్తూ కారు గుర్తుకు ఓటేయాలి అన్నారు. ఇంటింటి ప్రచార చేపట్టారు. రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, రాజాపేట మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఎస్. సి సెల్ రాష్ట్ర నాయకులు ఎర్రగోకుల జస్వంత్, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్, చింతల దాస్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు రేగు సిద్ధులు తదితరులున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మే 06 . 2024 | www.navatelangana.com

కృష్ణారెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీఆర్ఎస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ నియోజవర్గ యువ నేత నల్లమోతు సిద్ధార్థ, సీనియర్ నాయకులు అన్న బీమోజు నాగార్జున చారి కోరారు. ఆదివారం స్థానిక టీఎస్ఆర్ గార్డెన్లో నందిపాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయంగా అనేకమంది పదవులు పొంది ఇప్పుడు స్వార్థం కోసం పార్టీలు మారారని ఆరోపించారు. బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి శ్రీనివాసరెడ్డి సత్యనారాయణ, గోవింద్ రెడ్డి, నాగయ్య, ఆశాలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు మృతి

నవతెలంగాణ-కట్టంగూర్

మండలంలోని భాస్కర్లబావి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎన్నా నర్సిరెడ్డి మాతృమూర్తి సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు ఎన్నా కమలమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు.ఆమె భౌతికదేహానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పూలమాలలేసి నివాళులర్పించారు.నర్సిరెడ్డి మృతి తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి వెంట మండల కమిటీ సభ్యులు, చిలుముల రామస్వామి, కక్కిరేణి రామస్వామి, జాల రమేష్ కట్ట బక్కయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, నంద్యాల రాంరెడ్డి, రవీందర్, మల్లేష్, మోసంగి అంజయ్య, శాఖ సభ్యులు ఉన్నారు.



మోడీ నిరంకుశత్వం నుండి దేశాన్ని రక్షించుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు మూడో శోభన్, వంగూరి రాములు

నవతెలంగాణ-బీబీనగర్

మోడీ నిరంకుశత్వ పాలన నుండి దేశాన్ని రక్షించుకోవాలని, అందుకోసం సీపీఐ(ఎం) అభ్యర్థులనే పార్లమెంటుకు పంపాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మూడో శోభన్, వంగూరి రాములు అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మోడీ పరిపాలన ప్రజాస్వామ్య విలువలు అడుగంటి బావ ప్రకటన స్వేచ్ఛపై దాడి పెరిగిందాన్ని మోడీ విధానాలను ప్రశ్ని వారిని అణిచివేయడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకొని అక్రమంగా అరెస్టు చేసి జైల్లో నిర్బంధిస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్లు తొలగించడం ప్రజాస్వామ్యాన్ని కాల రాయడం దేశాన్ని ఇంకా భ్రష్టు పట్టించడమే మోడీ ఇచ్చే గ్యారెంటీ అని అన్నారు. మణిపూర్ లో మహిళల పై జరిగిన చిత్రహింసలు మన కళ్ళ ముందు ఉన్నాయని ఈ పరిస్థితుల్లో బిజెపిని ఓడించడం సిపిఎం లక్ష్యమని అందులో భాగంగా భువనగిరి పార్లమెంటు స్థానానికి సిపిఎం అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తాయలని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల నాయకులు బండారు శ్రీరాములు, టంటం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



వర్ష బీభత్సం.. 2 గంటల పాటు ఈదురు గాలులు

షాపుల్లోకి వచ్చిన నీరు.. ఇబ్బందిపడ్డ దుకాణదారులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండే ఎండాకాలంలో అనుకోకుండా ఈదురు గాలలతో మొదలై ఉరుములు, మెరుపులు వడగండ్లతో మండలంలో రెండు గంటల పాటు వర్షం బీభత్సం సృష్టించింది. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు మునుపెన్నడూ లేని ఎండ వేడిమి ఉక్క పోతతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. వేసవి తాపాన్ని ఉపశమనం అందించే విధంగా వర్షం మొదలై పిడుగులు పడ్డశబ్దలతో గాలి వీస్తూ చిన్న చిన్న వడగండ్లతో వర్షం పడింది. ఈదురు గాలుల దాటికి విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. రెండు గంటలపాటు వర్షం కురవడంతో రోడ్డు విస్తరణ పనులు మధ్యంతరంగ వదిలివేయడంతో వర్షపు నీరు షాపుల్లోకి, ఇండ్లలోకి చేరాయి. ఒక వైపు వర్షం మరో వైపు బురద నీరు డానికి తోడు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో రోడ్డుపై ఉన్న దుకాణదారులు, నివాసదారులు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొన్నారు. నార్కట్ పల్లి బస్టాండ్ ఎదురుగ కాలువ నిర్మాణం చేపట్టి, బస్టాండ్‌లోని నీరు బయటకు వెళ్లే విధంగా సాంకేతికంగా నిర్మాణం చేపట్టకపోవడంతో వరదతో చిన్న పాటి చెరువుగా మారింది.



నార్కట్‌పల్లిలో...

వసుధ రైస్‌మిల్లులో లేచిపోయిన రేకులు

-తడిసిన మిషనరీ,ధాన్యం బస్తాలు -రూ.6 లక్షల మేరకు ఆస్తినష్టం

నాగారం: గాలి వాన సృష్టించిన బీభత్సానికి ఆదివారం నాగారం మండల పరిధిలోని సూర్యాపేట-జనగామ జాతీయ రహదారి -365 పక్కన ఉన్న వసుధా పారాబైల్ రైస్ మిల్లులో గాలివాన తాకిడికి మిల్లు పైకప్పు రేకులు లేచిపోయాయి.మిషనరీ తడవడంతో దాదాపు రూ.ఆరు లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగిందని మిల్లు యజమాని తెలిపారు.ఐకేపీ కేంద్రాల వద్ద కొనుగోలు చేసి నిల్వచేసిన దాన్యంలో దాదాపుగా 1500 బస్తాలు తడిసి ముద్దయ్యాయి.ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.



ఈర్లపల్లి బొందయ్యకు ఘన నివాళి

నవతెలంగాణ-వలిగొండరూరల్

సుంకిశాల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ ఈర్లపల్లి బొందయ్య మృతి చెందడంతో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, కొండమడుగు నర్సింహ, జగదీష్ ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహంపై ఎర్రజెండాను కప్పి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. బొందయ్య అంత్యక్రియల కోసం వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సాయం సిపిఐ(ఎం) నాయకులు సుంకిశాల మాజీ సర్పంచ్ ఫైళ్ల సంధ్యారాణి ఉపేందర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు పగిళ్ళ లింగారెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, బుగ్గ చంద్రమౌళి, పోచం పల్లి మండల నాయకులు ప్రసాదం విష్ణు,శాఖ కార్యదర్శి గూడూరు వెంకట్ రెడ్డి, సహాయ కార్యదర్శి మంగ బాలయ్య ,నాయకులు వేముల నాగరాజు,కాటపల్లి వెంకటేశం,గోపగాని కుమార్, వేముల జ్యోతిబస్, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

పేదల మనిషి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటేసి ఆయన్ను పార్లమెంట్‌కు పంపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు.ఆదివారం మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద వర్గాల తరపున పోరాడే వ్యక్తి జహంగీర్ అని తెలిపారు. గత ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీలు ఇచ్చి యువకులను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తీసుకొచ్చి ప్రతి వ్యక్తికి రూ.15 లక్షల చొప్పున ఖాతాలో జమ చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండుసార్లు మోసం చేసి అధికారంలోకి వచ్చిన మోడీని రానున్న ఎన్నికల్లో ఓడించాలన్నారు.లేని పక్షంలో దేశాన్ని తాకట్టుపెడుతాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ కుమారుడు ఎండి సలీం, మాజీ ఎంపీటీసీ పుట్ట ముత్తిరాములు పాల్గొన్నారు.



అదేవిధంగా సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటెపాకవెంకటేశ్వర్లు కోరారు.పట్టణంలోని 15వ వార్డులో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ పోస్టర్లు అంటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి వంటెపాక కృష్ణ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి, పన్నాల శశికళ, ఏర్పుల తాజేశ్వర్, వంటెపాక జమదగ్ని, రాములు, మల్లయ్య పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని 9,10,11 వార్డుల్లో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం కులం, మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తుందని విమర్శించారు. పదేళ్ల బీజేపీ పాలనలో విపరీతమైన ధరలు పెరిగి పేద ప్రజల నడ్డి విరిచిందన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. ప్రజల నుండి జహంగీర్‌కు అపూర్వ స్పందన వస్తుందన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, రమ్య, మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, గోశిక కరుణాకర్, ఎమ్‌డి.రేష్మబేగం, నెల్లికంటి నర్సింహా, చింతకింది పాండు, గుణమోని రాములు, కలకుంట్ల శివకుమార్, సుర్కంటి బలరామ్‌రెడ్డి పాల్గొన్నారు.



'కారును ఆదరించండి'

నవతెలంగాణ-రామన్నపేట

కారును ఆదరించాలని, క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని సర్నేనిగూడెం, సిరిపురం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోచబోయిన మల్లేశం, గ్రామ శాఖల అధ్యక్షులు ధరణి భాస్కర్, బండ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు బందెల రాములు, బొక్క మాధవరెడ్డి, కన్నెబోయిన బలరాం, జనంపల్లి ఎంపిటిసి వేమవరం సుధీర్ బాబు, పున్న వెంకటేశం, కూనూరు ముత్తయ్య మిర్యాల మల్లేశం, దాసిరెడ్డి శ్రవణ్ రెడ్డి, గంగాదేవి జంగయ్య, సంగిశెట్టి సత్యం, బొడ్డుపల్లి శంకరయ్య, నర్ర మల్లేశం, ఏలుగు బుచ్చిరెడ్డి, నీల దామోదర్, నర్ర శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-మునుగోడు

టీడీపీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కలి ఐలయ్య యాదవ్ టీడీపీకి రాజీనామా చేసి వారి అనుచరవర్గంతో ఆదివారం మునుగోడు మండలకేంద్రంలోని ఎమ్మెల్యే ప్రత్యేక క్యాప్ కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్,టీడీపీ, బీజేపీ నాయకులు పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడం అభినందనీయమన్నారు.ఆయనతో పాటు కాంగ్రెస్‌లో చేరినవారిలో టీడీపీ భువనగిరి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, వివిధ మండలాల మండల గ్రామ నాయకులు ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, కాంగ్రెస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద లింగంయాదవ్, మాజీ సర్పంచ్ జాల వెంకన్నయాదవ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-వలిగొండ

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఎస్వీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలం గొల్లపెల్లి నమిల కాలువ నాగారం వలిగొండ టౌన్ మార్కెట్ చర్చి కాలనీలో నిర్వహించిన ప్రచారంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గంగాపురం కిష్టయ్య గంగాపురం సత్తయ్య వినోద నెమలి కాల్వ గ్రామ అధ్యక్షులు పిట్టల మహేందర్ కార్యదర్శి నీలగొండ శివకుమార్ నాగారం గ్రామ అధ్యక్షులు గోల శ్రీను ముత్యాల ఓం లింగం గోల హరికుమార్ వలిగొండ టౌన్ మార్కెట్ చర్చి కాలనీ అధ్యక్షురాలు ఎదురుగట్ల కొమరమ్మ ఎదురు గట్ల పెద్ద యాదగిరి ఎదురుగట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక పక్షపాతిని గెలిపించండి

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు

నవతెలంగాణ-బీబీనగర్

కార్మిక, కర్షక పక్షపాతి అయిన జహంగీర్‌ను భువనగిరి పార్లమెంటు అభ్యర్థిగా గెలిపించండి అని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పెయింటర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోడీ ప్రపంచ దేశాల్లో ప్రచారం చేసుకోవడం తప్ప ప్రజల సమస్యలను పరిష్కరి ంచిందేమీ లేదన్నారు.. ఇతర దేశాల అభివృద్ధితో పోటి పడుతుంటే మన దేశం బుక్కెడు బువ్వ లేక 10 కోట్ల మంది అల్లాడుతున్నారని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైన పార్లమెంటును అధికార వ్యవస్థను, పత్రికా రంగాన్ని స్వతంత్రంగా నడపకుండా వాటిపై పెత్తనం చేయిస్తుందని న్యాయ వ్యవస్థను కూడా ప్రభావితం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జాహింగిర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మరోమారు ఆయన ప్రజలను కోరారు. ఈ సమావేశంలో పెయింటర్స్ అధ్యక్ష కార్యదర్శులు దండబోయిన శ్రీశైలం, కట్ట శేఖర్, యూనియన్ నాయకులు భత్తుల ప్రభాకర్, చక్రాల నాగరాజు, డోర్నాల శ్రీను పాల్గొన్నారు.



పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పటిష్ట నిఘా

- రూ.14.42 కోట్ల నగదు, మద్యం,ఆభరణాలు, ఇతర వస్తువులు సీజ్
- వివిధ కేసులలో ఉన్న 943 మంది బైండోవర్, 116 ఆయుధాలు డిపాజిట్
- ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు
- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

పార్లమెంట్ ఎన్ని కల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం మద్యం, డబ్బు ఇతర వస్తువుల అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటుందని ఎస్పీ చందనాదీప్తి తెలిపారు.ఆదివారం జిల్లాకేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లావ్యాప్తంగా మూడు అంతర్రాష్ట్ర, ఐదు అంతర్ జిల్లా చెక్‌పోస్టులను, ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తుందన్నారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు వరకు దాదాపు జిల్లావ్యాప్తంగా 3 కోట్ల 89 లక్షలా 67 వేల రూపాయల నగదు, 27 లక్షలా 43 వేల రూపాయల విలువ గల మద్యం, 6 లక్షలా 53 వేల రూపాయల విలువగల గంజాయి, 5 కోట్లా73 లక్షల రూపాయల విలువ గల ఆభరణాలు, 3 కోట్లా 73 లక్షల రూపాయల విలువగల ఇతర విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఇతర వస్తువులు సీజ్ చేశామన్నారు.అంతే కాకుండా సర్వేలెన్స్ టీమ్స్‌స్టాటిస్టికల్ టీమ్స్ ద్వారా ఎప్పటికప్పుడు పరవేక్షిస్తున్నామని తెలిపారు.



ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు

ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ప్రజలంతా స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు ప్రశాంత వాతావరణం కల్పించి పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు, ఘర్షణలు చోటు చేసుకోకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ఇప్పటికే వివిధ కేసులలో ఉన్న పాత నేరస్తులను రౌడీషీటర్స్‌ను 512 కేసులలో 943 మందిని బైండోవర్ చేశామన్నారు.రందరికి మళ్ళీ తిరిగి నేరాలకు పాల్గొన్నకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగిందని, వీరిపై గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు.అలాగే జిల్లావ్యాప్తంగా లైసెన్స్ కలిగిన వ్యక్తుల నుంచి 116 ఆయుధాలను డిపాజిట్ చేశామని తెలిపారు.ఎన్నికల్లో ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు.

ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి నల్గొండ పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహిస్తున్న ఈవీఎంల కమిషనింగ్‌లో భాగంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవీఎంల కమిషనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పరిశీలించారు. ఈవీఎంల కమిషనింగ్ చేస్తున్న సందర్భంలో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయా అనే విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ ఆర్‌డిఓ, ఏఆర్ఓ శ్రీనివాసరావు, మిర్యాలగూడ తహసిల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు.

ప్రజలకు మేలు కలిగించడమే వారి ధ్యేయం

నవతెలంగాణ-భువనగిరి

ప్రజలకు మేలు కలిగించడమే ధ్యేయంగా ధోతి, కాళ్లకు గజ్జలు, నెత్తికి రుమాలు, మెడలో కండువా, భుజానికి డప్పు, చేతిలో లయబద్ధంగా కొట్టే కర్రలు, అనుగుణంగా గొంతు నుంచి పెకిలి వచ్చే పాటలు, మాటలతూటాలు వీరే ప్రజానాట్యమండలి కళాకారులు. ఈ దోపిడి సమాజం చేస్తున్న అవినీతి, అక్రమాలను ప్రజలకు వివరించి సమాజంలో జరుగుతున్న పరిణామాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తూ వారిని చైతన్యం చేయడమే వీరి ఆశయం. ఆస్తుల కోసమో, అంతస్తుల కోసమో, పదవుల కోసమో, పేరు కోసమో ప్రతిష్ట కోసమో ఈ పని చేయడం లేదు. ప్రజలకు మేలుకొలుపు చేయడమే లక్ష్యం. వారి యొక్క నృత్యం గొంతుకనుండి వచ్చే పాటలు... ప్రజల యొక్క చప్పట్లే వారికి అవార్డులు, కిరీటాలు. యాదాద్రి భువనగిరి జిల్లాలో జహంగీర్‌ను గెలుపు కోసం వేసవి ఎండలు లెక్కచేయకుండా అలుపెరగకుండా ప్రచారం నిర్వహిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారుల అంకుటిత దీక్షను మనం అభినందించవలసిందే. కష్టజీవుల పక్షాన నిలబడిన జహంగీర్ అన్న గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామంటూ ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ముఖములో చిరునవ్వుతో డప్పు రిపేరు చేస్తున్న ఈ కళాకారుని ముఖములో ఒక్కసారి ఆనందాన్ని చూడవచ్చు.



క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం క్రాంతి నగర్ ఐదో వార్డులో టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కొరకై స్థానిక రేణుక ఎల్లమ్మ గుడిలో పూజలు నిర్వహించి, మాజీ సర్పంచ్ చింతకింది మురళి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ప్రచారంలో భాగంగా స్థానిక ప్రజలు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచడం లేదని ,కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు.ఈ ప్రచారంలో చామకూర మల్లారెడ్డి, చింతకింది ఉమేష్, చింతకింది రవికాంత్, కాంనోజు వసంత తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో..

రాజాపేట: ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు ఖాయమని మండలంలో బీఆర్ఎస్ ఓట్లు మెజారిటీగా రానున్నాయని మండల అధ్యక్షులు గొల్లపల్లి రామ్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం రాజపేట మండల కేంద్రంలో ఇతర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎర్రకోకుల జస్వంత్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, తదితరులు పాల్గొన్నారు. రాజపేట పట్టణంలో పట్టణ శాఖ అధ్యక్షులు బెడిధ వీరేశం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఓటర్ల నుంచి మంచి స్పందన లభించిందని గొల్లపల్లి రామ్ రెడ్డి చెప్పారు.

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ ఎంపి అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ యాదగిరిగుట్ట మున్సిపల్ పరిదిలో 12 వవార్డ్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పార్టీ టౌన్ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, కార్మికశాఖ మండల అధ్యక్షులు ర్యాకల రాజు గౌడ్, గడ్డమిది రాజాలు, బాబూరి వెంకటేష్, బూడిగే సత్తయ్య, శ్రీనివాస్ యాదాద్రి, కంసాని హరీష్, మహేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఎన్నికల సాకుతో లంచాలను తీసుకోవడానికి, ఎన్నికల బాండ్ల రూపంలో కోట్లు గడించేందుకు మోడీ ప్రభుత్వం చట్టబద్ధం చేసిందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య విమర్శించారు.చిట్యాల పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ఆదివారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ను క్రూరంగా అణచివేసే నియంతృత్వ బిజెపి ప్రభుత్వం రాజ్యమేలుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.నిస్వార్థత, నిబద్ధత కలిగి, నిజాయితీగా ప్రజా సేవ చేసే సిపిఎం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి యం డి జహంగీర్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల పార్టీ నాయకులు శీలా రాజయ్య, ఐతరాజు నర్సింహ, ఐతరాజు యాదయ్య, ఏళ్ల మారయ్య, వివిధ ప్రజాసంఘాల నాయకులు జడల నర్సింహ, బాకీ అండాలు, శోభ,ఇందిరమ్మ,ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

కొండమల్లేపల్లి : వేసవిలో రోజురోజుకు ఎండ తీవ్రత ఎక్కువ ఉందని ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని కొడమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రజలు ఎండ బారిన పడే ప్రమాదం ఉందని, రాత్రి వేళలో చోరీలు జరిగే అవకాశం ఎక్కువ ఉందని ప్రజలు టూర్లకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం అందజేయాలన్నారు.

సత్తెనపల్లి యాదగిరి మృతికి సంతాపం

నకిరేకల్ :నకిరేకల్ లారీ అసోసియేషన్ ప్రతినిధి సత్తెనపల్లి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ చైర్మెన్ దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

లిటిల్ సోల్జర్స్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మునుగోడు మండలం కొరటికల్ గ్రామానికి చెందిన ఐతగోని రవి, మమత దంపతుల కుమార్తె ఆరుషి వెన్నుపూసలో 8.4 సెంటీమీటర్ల గడ్డతో బాధపడుతూ హైదరాబాద్ ప్రయివేట్ హాస్పిటల్ చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ ప్రతినిధులు ఆదివారం వారిని హైదరాబాద్‌లో కలిసి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు కర్నాటి నరేష్, బోడకుంటి శ్రీనివాస్, రవ్వ వెంకటేష్ ,మందుల శేఖర్, కిముడు కళావతి పాల్గొన్నారు.



లింగయ్య లేని లోటు తీర్చలేనిది

నవతెలంగాణ-మోతె

గ్రామీణ పేదల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు దైద లింగయ్య లేని లోటు తీర్చలేనిదని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కొనకంచి వీరభద్రం మాజీ సర్పంచ్ టి యాదమ్మ మల్సూరు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మండల పరిధిలోని నామవరం గ్రామంలో దైద లింగయ(70) మృతి చెందారు ఆయన మృతి దేహాన్ని సందర్శించి భారత కమ్యూనిస్టు పార్టీ విప్లవకారుల సమైక్య కేంద్రము మార్క్సిస్టు లెనినిస్టు రాష్ట్ర కమిటీ తరపున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపం వ్యక్తం చేసి మాట్లాడారు. విప్లవ నాయకులు తరిమెల నాగిరెడ్డి దేవులపల్లి వెంకటేశ్వరరావు సిద్ధాంతాలను పునీకి పుచ్చుకొని పనిచేశారన్నారు. పార్టీ పిలుపుమేరకు ఒకసారి ఎంపీగా అనేకసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశారన్నారు. ఆ సంఘం నాయకులు ఆయన మృతి దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల ఎంపీటీసీ కోడి బడ్లయ్య గ్రామ శాఖ అధ్యక్షులు అధ్యక్షులు పాలకూరి ఎల్లయ్య విద్యార్థి సంఘం డిఎస్ఓ జిల్లా కార్యదర్శి భాష పొంగు సునీల్ అనంతుల ఎల్లయ్య పలు గ్రామాల నుండి కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | మే 06. 2024 | www.navatelangana.com

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రాజాపేట



మండలం బొందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల 2005-06 విద్యా సంవత్సరం విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బొందుగుల కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులు ఒకరికొకరు తమ పూర్వజ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వృత్తులను కుటుంబస్థితిగతులను. మిత్రులందరూ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజ మల్లయ్య, వేణు, సుజాత, సౌమ్య, సత్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో విరిగిన చెట్లు, కూలిన స్తంభాలు

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన రాళ్ల వర్షం పడడంతో పట్టణ కేంద్రంతో పాటు కొండగడపలో ఈదురు గాలులకు చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి స్తంభాలు విరిగాయి కొత్త బస్టాండ్‌లో కంచర్ల మోహన్ రెడ్డి ఇంటి పైకప్పు లేచిపోయాయి. పలు చోట్ల మామిడి తోటల్లో మామిడి కాయలు నేలరాలాయి. స్తంభాలు విరగడంతో విద్యుత్ లేక పట్టణవాసులు ఇబ్బందులకు గురయ్యారు.

ప్రజల తరపున పోరాడే వారిని పార్లమెంట్‌కు పంపించండి

- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు
- సీపీఐ(ఎం) ఓటేస్తే ఓటుకు సార్ధకత
- చెర్వు అన్నారం సభలో ప్రజలకు పిలుపు

నవతెలంగాణ-కట్టంగూర్



ప్రజల తరపున పోరాడే వారిని పార్లమెంట్‌కు పంపిస్తే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు అన్నారు.శనివారం రాత్రి నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో జరిగిన సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదేండ్లుగా కేంద్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతుందన్నారు.బీజేపీ పాలనకు చరమగీతం పాడి ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు 16 లక్షల కోట్ల రూపాయల రుణాలను రద్దు చేసిందని కానీ రైతు రుణాలను రద్దు చేసేందుకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రైతులు కనీస మద్దతు ధర కోసం ఏడాది పాటు ఉద్యమం చేస్తే వారిపై లాఠీలతో ఉద్యమాన్ని అణచివేసిందన్నారు. రైతుల పక్షాన ఎన్నో ఉద్యమాలను సీపీఐ(ఎం) నిర్వహించిందని యూపీఏ హయాంలో సీపీఐ(ఎం) వల్లే ఉపాధి హామీ చట్టం అమలైందని,దీంతో పేదలకు కొంతమేర ప్రయోజనం చేకూరుతుందన్నారు.ఉపాధిహామీ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం నీరుగార్చేందుకు యత్నిస్తుందని విమర్శించారు.మోడీ ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో రిజర్వేషన్లు అన్నింటిని తొలగించేందుకు కుట్రలు చేస్తుందన్నారు. తెలంగాణలో 56శాతం వెనుకబడిన వర్గాలు ఉన్నారని,వారికి కేవలం 24 శాతమే రిజర్వేషన్ అందుతుందన్నారు. వారికి రిజర్వేషన్లు పెంచేందుకు సిపిఎం పార్టీ పోరాడుతుందని తెలిపారు. ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టిన సీపీఐ(ఎం)ను గెలిపిస్తే ప్రజలు తమ వేసే ఓటుకు సార్ధకత చేకూరుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు కొరకు పార్టీ పోరాడుతుందని తెలిపారు. డబ్బు, మద్యానికి ప్రభావితమై ఓటు వేస్తే మన వేలుతో మన కంట్లోనే పొడుచుకున్నట్లు అవుతుందని వివరించారు. నిజాయితీగా ప్రజల తరపున పోరాడే సిపిఎం అభ్యర్థి నుండి జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) భువనగిరిఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ,బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు నియోజకవర్గంపై సరైన అవగాహన లేదన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవో వారికి తెలియదని కేవలం డబ్బు, మద్యాన్ని నమ్ముకుని ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు.ప్రజలు వారికి తమ ఓటుతోనే సమాధానం చెప్పాలని సూచించారు. అంతకుముందు గ్రామంలోకి ప్రచారరథం రాగానే ప్రజలు పెద్దఎత్తున స్వాగతం పలికారు కోలాటాలు, డప్పు చప్పులతో ఘనంగా స్వాగతించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, లెల్లెల బాలకృష్ణ, కందాల ప్రమీల, చినపాక లక్ష్మీనారాయణ, గంజి మురళి, దండెపల్లి సత్తయ్య, బొజ్జ చినవెంకులు, పెంజర్ల సైదులు, మాజీ జెడ్పీటీసీ చిలుముల హేమంతయ్య, రాచకొండ వెంకన్న, లూరుదు మారయ్య, చిలుమల రామస్వామి, గడగోజు రవీంద్రాచారి, పీఎస్ఎం రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, మురారిమోహన్, చిలుముల కృష్ణయ్య, గంటవెంకన్న, పొన్న అంజయ్య గద్దపాటి సుధాకర్, రెడ్డిమల్ల భిక్షం పాల్గొన్నారు.

9వ తేదీలోపు అందరికీ రైతు భరోసా ఇస్తామన్న సీఎంపై మాజీ మంత్రి ఫైర్

- రేవంత్‌రెడ్డి ఇచ్చింది రైతు భరోసా కాదు... రైతు బంధు మాత్రమే
- ముఖ్యమంత్రిని చూస్తే జాలేస్తుంది
- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల



ఇప్పటికీ వరకు రాష్ట్రంలో 65 లక్షల మందికీ ఐదు భరోసా ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.అది నిజమైతే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ మండలంలోని ఉండ్రుగొండ , గుంపుల గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి కొనసాగించింది కేసీఆర్ తీసుకువచ్చిన రైతు బంధు మాత్రమే అని, రైతు భరోసా కాదన్నారు.రాష్ట్రంలో ఒక్కరికంటే ఒక్కరికి రైతు భరోసా ఇచ్చినా నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ముక్కుకు నేలకు రాస్తా అంటూ సవాల్ విసిరారు.65 లక్షల మంది రైతులకు ఇచ్చింది రైతు భరోసా కాదు రైతు బంధు మాత్రమేఅన్నారు.కేసీఆర్ ఇచ్చిన పథకాన్నే కొనసాగించారు తప్పా, రైతు భరోసా ఇవ్వలేదన్నారు.మోడీ రైతు చట్టాలను వెనక్కు తీసుకొని చెంపలు వేసుకున్న విధంగానే,ఐదు నెలలుగా ఆలస్యంచేసినందుకు,రైతులందరికీ రైతుబంధు ఇచ్చి రేవంత్‌రెడ్డి ముక్కు నేలకు రాసి చెంపలు వేసుకోవాలని డిమాండ్ చేశారు.సీఎం అడ్డగోలు మాటలతో కాంగ్రెస్ గ్రాఫ్ 10శాతానికి పడిపోయిందన్నారు.లోకసభ ఎన్నికల నాటికి రోజుకు ఒక్క శాతం చొప్పున పడిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్యయాదవ్, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు జూలకంటి జీవన్‌రెడ్డి, ఎంపీపీ ధరావత్‌కుమారిబాబునాయక్, పీఏసీఎస్ చైర్మెన్ సుధీర్‌రావు,రౌతు నరసింహారావు, కౌన్సిలర్ ఎస్‌కె.భాషా, ఎంపీటీసీ సాగర్ సుశీల, ఎంపీటీసీ చాంప్లానాయక్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి కోసం పోరాడిన నన్నూరి అంజిరెడ్డి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి
- పార్థీవదేహం ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అప్పగింత

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించిన మహానాయకుడు నన్నూరి అంజిరెడ్డి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. తిప్పర్తి మండలం అంతయ్యగూడెం గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నన్నూరి అంజిరెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మరణించారు.ఆదివారం ఉదయం ఆయన పార్థివదేహానికి రంగారెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్‌కు అందజేశారు.ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గంలో పేదల ఇళ్లస్థలాల కోసం బంచరాయి, పోరంబోకు భూములను పేదలకు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు.రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాలలో జిల్లా నాయకుడిగా పాలేరుల సంఘం ఏర్పాటుచేసి జీతాలు పెంపు కోసం, వ్యవసాయ కూలీల పరినాట్లు కూలి రేట్ల పెంపు కోసం పోరాడిన నాయకుడన్నారు.రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులొచ్చినా నిబద్ధతతో చివరి వరకు ఎర్రజెండా నాయకత్వంలో పనిచేశారని కొనియాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ అంజిరెడ్డి పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నతనం నుండి ఎర్రజెండా నాయకత్వంలో నల్గొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజాసమస్యల పట్ల నల్లగొండ సాగు, తాగునీరు కోసం ఎస్ఎల్‌బీసీ ద్వారానే పరిష్కార మార్గమన్నారు. సీపీఐ(ఎం) చేపట్టిన ఉద్యమంలో కీలకపాత్ర పోషించి విజయం సాధించారన్నారు.సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మన్నెం భిక్షం అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కుటుంబసభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి,మందడి సువర్ణ, సీపీఐ(ఎం) రాష్ట్ర,జిల్లా, మండల,వివిధ ప్రజా సంఘాల తుమ్మల వీరారెడ్డి,



నారి ఐలయ్య, డబ్బికార్ మల్లేష్, మల్లు నాగార్జున్‌రెడ్డి, చినపాక లక్ష్మీనారాయణ, ఊట్కూరు నారాయణ రెడ్డి, మల్లు గౌతమ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి ,ఎడ్ల సైదులు, వెంకటేశం, ఆనంతుల శంకరయ్య, ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ,దండెంపల్లి సరోజ, బీమాగాని శ్రీనివాస్, బీమార్జున్ రెడ్డి,వంటెపాక యాదగిరి, బీమగాని గణేష్, ఆకిటి లింగయ్య, శశిధర్, దొంగరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మెన్ సైదిరెడ్డి,లొడంగి గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు పాశం రాంరెడ్డి, పాశం సంపత్‌రెడ్డి, సర్పంచ్ సిరిగిరి పద్మ వెంకటరెడ్డి, తదితరులు పూలమాలలేసి నివాళులర్పించారు.

పట్టభద్రుల ఉపఎన్నిక ఏర్పాట్లపై సమీక్ష

- ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపుకై ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉపఎన్నిక ఏర్పాట్ల విషయమై ఆదివారం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, పట్టభద్రుల శాసన మండలి ఉపఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తన చాంబర్‌లోరాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం డిప్యూటీ సీఈఓ సత్యవాణి, అదనపు కలెక్టర్లతో సమీక్షించారు.ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన మెటీరియల్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ సెంటర్, పోస్టల్ బ్యాలెట్ పేపర్ ముద్రణ, సెక్టోరల్ ఆఫీసర్ల నియామకం, నామినేషన్ల పరిశీలన, అఫిడవిట్ల అప్లోడింగ్, పోలింగ్ రోజున పంపించే నివేదికలు, కౌంటింగ్ రోజున పంపించే నివేదికలు, తదితర అంశాలపై చర్చించారు. పోలింగ్ విధులకు నియమించే ఉద్యోగులకు సంబంధించిన డేటాను ముందే సిద్ధం చేయాలని, అలాగే అవసరమైన సామగ్రి, బడ్జెట్ ప్రతిపాదనలు పంపించాలని డిప్యూటీ సీఈఓ కోరారు.బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్, ఫోటో వెరిఫికేషన్‌ను స్థానికంగా చూడాల్సి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటుకు, అలాగే ఆయా జిల్లాల వారీగా రూట్లు,ఓట్ల లెక్కింపు కేంద్రం నిర్ధారణ, బ్యాలెట్ బాక్సుల సంసిద్ధత, వంటి అంశాలపై చర్చించారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో నోట గుర్తు ఉండదని, అలాగే అభ్యర్థుల ఖర్చుకు సంబంధించి పరిమితి ఉండదని, పార్లమెంటు ఎన్నికలు జరిగిన 15 రోజుల్లోనే పట్టబదుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరుగుతున్నందున ఎన్నికలలో ఇండెలిబుల్ ఇన్క్ వాడే వేలును ఓటర్లకు తెలియజేయడం, ఇతర ఏర్పాట్లు, పోలింగ్ సిబ్బంది నియామకం, జాబితాల రూపకల్పన, పోస్టల్ బ్యాలెట్ కోసం ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఉన్న ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపుకై ఏర్పాట్లను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ వెంటనే వస్తున్నందున ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరంగల్, ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్ జీ, హనుమకొండ అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో, ఏఆర్ఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, సర్వే భూమి కొలతల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్,డీఎస్పీ శివరామిరెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమయ్య తదితరులు ఉన్నారు.

నేడు సీపీఐ(ఎం) భారీ రోడ్ షో

- రోడ్‌షోలో పాల్గొననున్న తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-రామన్నపేట



సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపును కాంక్షిస్తూ నేడు (ఈనెల 6న) రామన్నపేట మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే భారీ రోడ్ షోలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొననున్నారని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ రోడ్డు షోకు సిపిఐ(ఎం) పార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ హాజరు కానున్నారని వారు తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న సిపిఐ(ఎం) పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు, సానుభూతిపరులు కుటుంబంతో సహా హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ రోడ్ షో మల్లికార్జున రైస్ మిల్ నుండి సుభాష్ సెంటర్ వరకు భారీ ఎత్తున కొనసాగుతుందని, డప్పు కళాకారులు, జానపద కళాకారులు, వివిధ వృత్తుల వేషధారణ కళాకారులు పాల్గొంటారని వారు తెలిపారు. నిస్వార్థపరుడైన ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమించే సిపిఐ(ఎం) పార్టీ ఎంపీ అభ్యర్థి జహంగీర్ పై నియోజకవర్గ వ్యాప్తంగా ఆదరణ అపూర్వంగా లభిస్తుందని వారన్నారు. కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాలని ప్రజలు కాంక్షిస్తున్నారని వారు తెలిపారు. ఈసారి జరిగే ఎన్నికలు ఆషామాషా ఎన్నికలు కావని, ఆలోచించి వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రోడ్డు షోను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చా రు. వారి వెంట పార్టీ నాయకులు తదితరులున్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ఎర్రజెండా ముద్దుబిడ్డ ఎండి జహంగీర్ గెలుపు కోసం చిన్నకొండూరు గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి ఆదిమూలం నందీశ్వర్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి నియోజకవర్గంలో ప్రతినిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎండి జాంగీర్ ని ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. గ్రామాలలో కార్మికుల వలస పోకుండా ఉపాధి పథకాన్ని గతంలో పార్లమెంటులో వాపక్ష పార్టీలు చట్టం తీసుకొచ్చి అమలు చేయించి ఘనత సాధించారని ఓటర్లను వివరించారు. ప్రజా సంక్షేమలను అమలు చేయకుండా ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నటువంటి బిజెపిని ఎన్నికలలో ఓడించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నకొండూరు శాఖ కార్యదర్శి ఆదిమూలం నందీశ్వర్ సిపిఎం పార్టీ నాయకులు రాములు, చింతపల్లి నరసింహారెడ్డి,మాంద్ర కోటయ్య, గడగొట్టి జంగయ్య,తూర్పునూరి జంగయ్య,బక్క యాదయ్య,ఎస్ కే ఇబ్రహీం,ఘర్ష నరసింహ, చెరుకు లక్ష్మమ్మ, భద్రమ్మపద్మభారతమ్మ, బాలమ్మపగడాల లక్ష్మమ్మ,యాదయ్య బొందయ్య,బుచ్చమ్మ మేడ్చల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చింతల యాదయ్య బృందం మహిళా సంఘం కార్యకర్తలు పిఎన్ఎం కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE PRESIDENT
DISTRICT CONSUMER
DISPUTES REDRESSAL
COMMISSION : AT NALGONDA
CC.No.26 OF 2023

Between:
Sangisetty Srinivasulu S/o. Janaiah,Age:57 years,Occ: Business, R/o.H.No.1-7-CH0008, Chaithanya Nagar, Miryalaguda,Nalgonda Dist.
....Complainant
And
The Branch Manager,Akshara Chit Funds Pvt Ltd,and others
....Opp Parties
To,
1.The Branch Manager,Akshara Chit Funds Pvt Ltd,Sagar Road, Miryalaguda,Nalgonda Dist-508207.
The above named complainant had filed the above case against the opp parties and your Names as shown as opp party No.1 the said matter stands posted on 27.05.2024 for your appearance.
Hence you are hereby directed to appear in person or through Advocate before the court on 27.05.2024 at 10.30 A.M., without fail, failing which the matter will be decided against you as per law.
// BY ORDER OF THE COURT //
S.SRINIVASULU
Party-in-Person
Cell:7989380379.

కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో ఉండి సైనికుల్లా పనిచేసి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని ఎస్ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో మున్సిపాలిటీ, మండల బూత్ కమిటీల సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో 14 మంది ఎంపీలను గెలుచుకుంటామన్నారు. భువనగిరి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యకర్తలు గ్రామాల్లోనే ఉండి ఇంటింటి ప్రచారం నిర్వహించాలన్నారు. చేయి గుర్తుకు ఓట్లు వేసి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ గ్రామాల్లోని బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో మునుగోడు నియోజకవర్గం ఇన్‌ఛార్జీ బొజ్జ సంధ్యారెడ్డి, టీపీసీసీ ప్రధానకార్యదర్శి పున్న కైలాష్, మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్‌విండో వైస్‌చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, కోరగోని లింగస్వామి, సందగల్ల విజయ, ఎమ్‌డి.బాబాషరీఫ్, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రమజీవుల కోసం పోరాడే అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం



నవతెలంగాణ-మోత్కూర్

శ్రమజీవులకు అండగా నిరంతరం వారి పక్షాన పోరాడే భువనగిరి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. అదివారం మోత్కూర్ మండల కేంద్రంతో పాటు సీపీఐ(ఎం) మోత్కూర్, పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశం క్లిష్ట పరిస్థితులలో ఉన్నదని అన్నారు. బీజేపీ ప్రజావ్యతిరేక బూర్జువ భూస్వామ్య పార్టీలను ఓడించి, నిరంతరం ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ గారిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రాచకొండ రాములమ్మ, అడ్డగుడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్ కూమార్, మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, దడిపల్లి ప్రభాకర్, మామిడి కృష్ణ, చింతల కృష్ణారెడ్డి, మాంద్ర చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న 36 మంది వృద్ధులు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలంలో వృద్ధులు, దివ్యాంగులు 41 మంది ఓటర్లుగా ఉండగా 36 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఒక ఓటరు చనిపోగా నలుగురు హాస్పిటల్లో ఉండటంతో ఓటును వినియోగించుకోలేదు. ఆదివారం ఓం ఓటింగ్ కార్యక్రమంలో భాగంగా 85 సంవత్సరాలు దాటిన వృద్ధులకు మరియు దివ్యాంగులకు ఇంటింటికి తిరిగి ఓటు వేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొప్పులు సుధాకర్ రావు మైక్రో అబ్జర్వేర్ నవీన్ పోలీస్ కానిస్టేబుల్ సందీప్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఆజాం బిఎల్ఓలు పాల్గొన్నారు.

పేదల కోసం పనిచేసే జహంగీర్ ను గెలిపించండి

- సీపీఐ(ఎ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-మద్దిరాల



పేదల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తు,పేదల కోసం పని చేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని పోలుమల్ల, ముకుందాపురం గ్రామంలో జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి వారు మాట్లాడారు.పదేండ్ల బీజేపీ పాలనలో పేదలపై భారాలు మోపుతూ అంబానీ, అదానీ లాంటి వారికి రాయితీలు కల్పించిందన్నారు. పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. రైతాంగానికి నష్టం చేసే విధంగా నల్ల చట్టాలు తేవాలని ప్రయత్నిస్తే రైతులు పోరాడి చట్టాలను రద్దు పరిచారన్నారు. మోడీ అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల మూలంగా దేశంలో పేదరికం పెరిగిపోతుందన్నారు.ప్రజలు ఎదుర్కొన్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారని తెలిపారు. నీతి,నిజాయితీతో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం నిర్వహిస్తున్న జహంగీర్‌ను ప్రజలందరూ ఆదరించాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం)ను గెలిపిస్తే దేశంలో ప్రజాస్వామ్య హక్కులు రక్షించబడుతాయన్నారు.అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.ఏండ్ల తరబడిగా ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం నిర్వహిస్తున్న జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,మండలకార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి మధు, మండల కమిటీ సభ్యులు మద్దెలకోటయ్య, నాయకులు శివరాత్రి మల్లయ్య,అలకుంట్ల ఇద్దయ్య,రాములు,సోమిరెడ్డి,శోభ,తదితరులు పాల్గొన్నారు.

క్యామ మల్లేశ్‌ను గెలిపించండి

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభాకర్‌రెడ్డితోపాటు పార్లమెంట్ ఎన్నికల మునుగోడు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ వెంకటనారాయణగౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అడగాలని తెలిపారు. కారు గుర్తుకు ఓట్లు వేసి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, తాడూరి శిరీషపరమేశ్, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, దుబ్బాక శశిధర్‌రెడ్డి, ఎమ్‌డి.అత్తార్‌పాషా, అల్మాసిపేట కృష్ణ, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నారు.